వేములవాడలో స్వాగత తోరణం

శివార్చనలో నృత్యం చేస్తున్న కళాకారులు

# జగమంతా శివమయం

- నేడు మహాశివరాత్రి
- వేములవాడ క్షేత్రంలో జాగరణకు తరలివస్తున్న భక్తులు
- వైభవంగా ప్రారంభమైన వేడుకలు

రాష్ట్ర ప్రభుత్వం తరపున రాజన్నకు పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, మార్చి 7 : జిల్లాలోని శివాలయాలు మహాశివరాత్రికి సుందరంగా ముస్తాబయ్యాయి. లయకారకుడైన మహాదేవుడికి శివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. దక్షిణకాశీగా ప్రసిద్ధి చెంది, ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానం భక్తుల కోర్కెలు తీర్చే ప్రధాన శైవక్షేత్రంగా విలసిల్లుతోంది. ఇక్కడ మహాశివరాత్రి జాతరను వైభవంగా నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు జరిగే వేడుకలకు దాదాపు 3 నుంచి 4 లక్షల వరకు భక్తులు రాజన్నను దర్శించుకుని తరిస్తారని అధికారుల అంచనా. రాజన్న కోడెను కట్టేయడం ఇక్కడి ప్రత్యేకత. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, ఉపవాస దీక్షలు, రాత్రివేళ జాగరణ చేస్తారు.

**చరిత్ర :** పూర్వం బ్రహ్మ, విష్ణుమూర్తిలకు తమలో ఎవరంటే గొప్ప అనే పోటీ తలెత్తింది. ఆ సమయంలో వారి మధ్య ఒక లింగం ఆవిర్భవించింది. లింగం మొదలు, చివర ఎవరు తెలుసుకుంటే వారే అధికులని శివుడు చెబుతారు. బ్రహ్మదేవుడు హంసరూపంలో లింగం మూలాన్ని తెలుసుకునేందుకు పాతాళం వైపు వెళ్లగా, విష్ణువు పైభాగం తెలుసుకోవడం కోసం వరాహరూపంలో వెళ్లాడు. ఇద్దరికి ఆది అంతాలు తెలియలేదు. బ్రహ్మదేవుడు తానే అధికుడని నిరూపించుకునేందుకు గోవు, మొగలిపువ్వును సాక్షంగా తెచ్చుకున్నాడు. ఇది గమనించిన శివుడు లింగరూపం నుంచి ప్రత్యక్షమై తప్పుచేసిన బ్రహ్మకు భూలోకంలో ఆలయం ఉండరాదని శపిస్తాడు. కాలభైరవుడిని రప్పించి బ్రహ్మ అయిదు తలల్లో ఒకదానిని ఖండింపజేసాడు. బ్రహ్మకు సహకరించిన మొగలిపువ్వును భక్తులెవ్వరూ తన పూజకు వాడరాదని ఆజ్ఞాపిస్తాడు. అబద్ధం చెప్పని విష్ణువుకు భూలోకంలో తనతో సమానంగా పూజలు అందుతాయని శివుడు అంటాడు. అనంతరం బ్రహ్మ, విష్ణువు పరమేశ్వరుడిని ప్రత్యేకంగా పూజిస్తారు.

### లింగోద్భవ కాలం పరమపవిత్రం

పైన చెప్పిన సందర్భంలో పరమశివుడు మాఘ కృష్ణ చతుర్దశి రోజున కోటి సూర్యకాంతులతో శివలింగ రూపంలో ఆవిర్భవించిన అర్ధరాత్రే శివరాత్రి. శివునకు అత్యంత ప్రీతిపాత్రమైన రాత్రి. ఈసందర్భంగా శివుడ్ని బిల్వపత్రాలతో పూజించి, అభిషేకాది అర్చనలు చేయాలి. రోజంతా ఉపవాస వ్రతాన్ని పాటించాలి. రాత్రి జాగరణ చేస్తూ నాలుగు జాముల్లో అభిషేకించాలి. మరుసటిరోజు శివపూజ చేసి ఉపవాస వ్రతాన్ని ముగించాలి.

**రుద్రాభిషేకం :** మహా శివరాత్రి పర్వదినం రాత్రి 11 గంటలకు లింగోద్భవకాలాన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారికి జరిపే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకానికి ప్రత్యేకత ఉంది. మహాన్యాసాన్ని చేస్తూ ముందుగా తమదేహంలోని కొన్ని ఇంద్రియాలను తాకుతూ రుద్రమంత్రాలను చదువుతూ రుద్రుడిని అందులోకి ఆహ్వానిస్తారు. అతడు పరిపూర్ణంగా రుద్రుడి రూపాన్ని దాల్చిన తర్వాత యజుర్వేదంలోని రుద్రం, నమకచమక మంత్రాలను ఉచ్చరిస్తూ అభిషేకిస్తారు. ఇందు లో నమకచమకాలని ఒకసారి చెప్పి చేసేది ఏకాదశ రుద్రాభిషేకం. అలాగే 11సార్లు నమకాన్ని పఠించి ఒకసారి చమకాన్ని చదివి చేసేది ఏకాదశ రుద్రాభిషేకం. ఈ ఏకాదశ రుద్రాభిషేకం ఏకాదశ రుద్రులకు ప్రతీక. ఒక్కో అభిషేకంలో ఒక్కో రుద్రుడు ఆవిష్కృతమవుతాడు. అనంతరం నీటితో మరోసారి అభిషేకించి స్వామివారి మూలమూర్తిని అలంకరించి మంగళహారతిస్తారు. ఆ తర్వాత వివిధ నైవేద్యాలను సమర్పిస్తారు. స్వామివారికి నీరాజనం అర్పించడంతో లింగోద్భవకాల రుద్రాభిషేకం ముగుస్తుంది. మహాశివరాత్రి నాడు ఉపవాసంతో త్రికరణశుద్ధిగా శివుడిని పూజిస్తే సంవత్సరకాలం నిత్య శివార్చన చేసినంత ఫలితం దక్కుతుందని సాక్షాత్తూ శంకరుడే బ్రహ్మదేవునికి చెప్పినట్లుగా పురాణం చెబుతోంది. మహాశివరాత్రి పరమేశ్వరునికి ఎంతో ప్రీతికరమైనది. సాధారణంగా అన్ని పండుగలు పగలు జరుపుకుంటే మహాశివరాత్రి మాత్రం రాత్రి పూట జరుపుకుంటారు.

### జాతర పనులను పరిశీలించిన దేవాదాయశాఖ కమిషనర్, కలెక్టర్

శివరాత్రి జాతర కోసం రాజన్న చెంతకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా చేసిన ఏర్పాట్లు, వసతులను దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్, కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని దేవాదాయశాఖ కమిషనర్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. వారి వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ పూజారి గౌతమి, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఈఈ రాజేశ్,డీఈ మధు రఘునందన్ ఉన్నారు.

### ఉచిత బస్సులు ప్రారంభం

మహా శివరాత్రికి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 24 ఉచిత బస్సులను ఆలయ అర్చకుల వేదమంత్రాల మధ్య కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. ఈ బస్సులు తిప్పాపురం, కోరుట్ల బస్టాండ్ల నుంచి భక్తులను ఆలయ పార్కింగ్‌స్థలం వరకు ఉచితంగా తీసుకువస్తాయని ఆలయ అధికారులు చెబుతున్నారు. అనంతరం బస్సులో ఎమ్మెల్యే ప్రయాణించారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, ఈవో కృష్ణప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు ఉన్నారు.

### వేములవాడ రాజన్నకు తిరుమల వెంకన్న పట్టువస్త్రాలు

- సమర్పించిన టీటీడీ డిప్యూటీ ఈవో ధర్మారెడ్డి
- రాష్ట్ర సర్కారు తరపున అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ టౌన్, మార్చి 7: మహా శివరాత్రిని పురస్కరించుకుని వేములవాడ రాజన్నకు తిరుమల తిరుపతి దేవస్థానం తరపున టీటీడీ డిప్యూటీ ఈవో ధర్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టువస్త్రాలు సమర్పించారు.

### కనులపండువగా 'శివార్చన'

**మంత్రి పొన్నం ప్రభాకర్**

వేములవాడ టౌన్,మార్చి 7: మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆలయ పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసిన శివార్చన కార్యక్రమం కనుల పండువగా ఉందని రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం రాత్రి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శివార్చనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భక్తుల ఆహ్లాదం కోసం భరతనాట్యం, పేరిణినృత్యం, కూచిపూడి, కథకళి వంటి కళలను వేదికమీద ప్రదర్శిస్తున్నారని అన్నారు. గురువారం 11 కార్యక్రమాలు నిర్వహించినట్లు, ఇందులో భాగంగా మొదటిరోజు దాదాపు 300 మంది కళాకారులు తమ కళలతో భక్తులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అడిషనల్ కలెక్టర్ గౌతమి, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ పరిసరాల్లోని పనులను పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ జయంతి

వేములవాడ టౌన్ : ఉచిత బస్సును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ మహా శివరాత్రి జాతరకు వస్తున్న తరలివస్తున్న భక్తులు

గుడిచెరువులో శివార్చనను ప్రారంభించి తిలకిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, పక్కన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ తదితరులు

సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కదనభేరి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కేటీఆర్, నాయకులు

# కార్యకర్తల్లో జోష్ పెంచిన రామన్న

- ఉత్సాహంగా సాగిన పార్లమెంట్ సన్నాహక సమావేశం

రాజన్న సిరిసిల్ల, మార్చి 7 (నమస్తే తెలంగాణ) సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్: అధికారం పోయి కాంగ్రెస్ పార్టీ రావడంతో కొంత నిర్లప్తంగా ఉన్న కార్యకర్తల్లో రామన్న తన స్పీచ్‌తో ఒక్కసారిగా జోష్ పెంచారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా..? మీవెంటే ఉంటూ.. మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానంటూ కార్యకర్తలకు భరోసానిచ్చారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అధ్యక్షతన జరిగిన సిరిసిల్ల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై విఫలం అవుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమంటూ చేసిన ప్రసంగం కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో వినోదన్నను గెలిపించుకుంటామని నినాదాలు చేశారు. ఈ సమావేశంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, మాజీ చైర్‌పర్సన్ గుడ్ల మంజుల, రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, గాజుల బాలయ్య, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం సమావేశం అనంతరం గీతానగర్‌లోని సయ్యద్ షావలి బాబా దర్గాలో నిర్వహించిన ఉర్స్ ఉత్సవాలకు మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు.



సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో జరిగిన సిరిసిల్ల పట్టణ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన నాయకులు

# నేత కార్మికుల కన్నెర్ర

- తంగళ్లపల్లిలో సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై ఆందోళన

సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు, నేత కార్మికులు

సిరిసిల్ల రూరల్, మార్చి 7: సిరిసిల్ల నేత కార్మికులు, అనుబంధ రంగ కార్మికులు కన్నెర్రజేశారు. మా బతుకులతో ఆడుకోవద్దని, వస్త్ర పరిశ్రమను సంక్షోభం నుంచి కాపాడాలని, కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. గురువారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై సీఐటీయూ నాయకులతో కలిసి రోడ్డెక్కారు. ప్లకార్డులను ప్రదర్శించి, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో పడిందని, కార్మికులకు పనిలేక ఆకలితో పస్తులుండే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ, మానసికంగా కుంగిపోతున్నారన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే గతంలో లాగా మళ్లీ ఆకలి చావులు, ఆత్మహత్యలు రోజులు వస్తాయన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి, బతుకమ్మ చీరలు, ప్రభుత్వ ఆర్డర్లు కేటాయించి అందరికి ఉపాధి కల్పించి ,సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లదేంటే పెద్ద పెట్టున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఇక్కడ కుడిక్యాల కనుకయ్య, అన్నల్ దాస్ గంగాధర్,సామల నర్సయ్య, గోరంతల రాజమల్లు, కోడం వేణు, గడ్డం ఏల్లయ్య ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

### ముగ్గురికి ఏడాది జైలు

గాంధీ చౌక్, మార్చి 7: ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి చంపుతానని బెదిరించిన ముగ్గురు నిందితులకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు, సిరిసిల్ల శాంతి నగర్‌కు చెందిన దూడం సరస్వతి భర్తతో విడిపోయి పిల్లలతో ఒంటరిగా తన సొంత ఇంట్లో ఉంటోంది. సరస్వతి ఇంటిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవాలని సిరిసిల్లకు చెందిన చిట్యాల మధు, నాయిని శంకర్, దుబ్బ నీరజ 28 జనవరి 2015న ఇంటిని ఖాళీ చేయాలని, లేకపోతే చంపేస్తామని బెదిరించారు. ఈఘటనపై సరస్వతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కానిస్టేబుల్ వేముల నరేశ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించారు. కేసు పూర్వా పరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష విధించారు.

### రోడ్డు ప్రమాదం కేసులో ఒకరికి ఏడాది..

గాంధీ చౌక్, మార్చి 7: రోడ్డు ప్రమాదం కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.3 వేలు జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి మెజిస్ట్రేట్ ప్రవీణ్ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు 12 జూన్ 2018న ఎల్లారెడ్డిపేటకు చెందిన మాలోతు తుకారం తన స్నేహితుడు భూక్యా శ్రీనివాస్‌తో కలిసి కారులో సిద్దిపేట వెళ్లారు. తిరుగు ప్రయాణంలో శ్రీనివాస్ డ్రైవింగ్ చేస్తుండగా తుకారం పక్కన కూర్చున్నాడు. శ్రీనివాస్ కారును అతివేగంగా నడపడంతో ముస్తాబాద్ మండలం బదనకల్ వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తుకారం తీవ్రగాయపడ్డాడు. ఈ సంఘటనపై ముస్తాబాద్ పోలీసులు శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కానిస్టేబుల్ దేవేందర్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించారు. కేసు పూర్వ పరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడు శ్రీనివాస్‌కు శిక్ష విధించారు.

### అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

సిరిసిల్ల రూరల్, మార్చి 7: తంగళ్లపల్లి మండలం మల్లాపూర్‌లో గురువారం అంగన్‌వాడీ కేంద్రాన్ని సీడీపీవో అలేఖ్య తనిఖీ చేశారు. చిన్నారుల సంఖ్య, రికార్డులను పర్యవేక్షించారు. ఆమె వెంట సూపర్‌వైజర్ సుశ్మిత, అంగన్‌వాడీ టీచర్ ఉన్నారు.

గాంధీ చౌక్ : జిల్లా జడ్జిని సన్మానిస్తున్న న్యాయ స్థాన ఉద్యోగులు

సిరిసిల్ల రూరల్ : మండల పరిషత్‌లో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మానస, ఎంపీటీసీలు

## ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవం

జిల్లాలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయాల్లో కేక్ కట్ చేసిన అనంతరం మహిళా ప్రజాప్రతినిధులను సత్కరించారు. సిరిసిల్లలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా జడ్జి ఎన్ ప్రేమలతను ఉద్యోగులు సన్మానించారు.

-సిరిసిల్ల రూరల్ /రుద్రంగి/వేములవాడ రూరల్ /కోనరావుపేట/ముస్తాబాద్/ ఇల్లంతకుంట/గంభీరావుపేట/గాంధీ చౌక్, మార్చి 7

గంభీరావుపేట : మండల పరిషత్‌లో ఎంపీపీ వంగ కరుణ, ఎంపీటీసీలు

ముస్తాబాద్: మహిళలను సన్మానించిన ప్రజాప్రతినిధులు

### ఉపాధి పథకం గ్రామీణ కూలీలకు వరం

ఎల్లారెడ్డిపేట, మార్చి 7: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ కూలీలకు వరమని ఎంపీపీ పిల్లి రేణుక అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన 14వ రౌండ్ సోషల్ ఆడిట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు వాటి వివరాలు జరిగిన తప్పులు,రికవరీకి సంబంధించిన అంశాలను వివరించారు. ఇక్కడ ఎంపీడీవో సత్తయ్య, అధికారులు ఉన్నారు.

# 15 రోజుల్లో వస్తానని చెప్పి..

- బహ్రెయిన్‌లో గుండెపోటుతో వలసజీవి మృతి
- అక్కపల్లిలో విషాదం

ఎల్లారెడ్డిపేట, మార్చి 7: ఆరేండ్లకు తన కుటుంబ సభ్యులను చూసేందుకు తహతహలాడిన ఓ వలస కూలీ తన కుటుంబ సభ్యులకు బహ్రెయిన్ నుంచి ఫోన్ చేసి 15 రోజుల్లో వస్తానని చెప్పాడు. అంతలోనే బుధవారం సాయంత్రం గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో అతని స్వగ్రామమైన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ఇదే మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన పల్లి అంజయ్య(45) కొన్నేళ్ల కిందట బతుకుదెరువు కోసం అక్కపల్లికి వచ్చి, ఇక్కడే స్థిర నివాసం ఏర్పరుచుకున్నాడు. ఆరేండ్ల క్రితం బహ్రెయిన్ దేశం వెళ్లాడు. అతనికి భార్య అంజవ్వ, ఇద్దరు కూతుళ్లు ఉండగా ఇటీవల వారికి ఫోన్ చేసి 15 రోజుల్లో వస్తానని సంతోషంగా చెప్పాడు. బుధవారం పనికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో అంజయ్యకు చాతిలో నొప్పివేయడంతో కింద పడిపోయాడు. గమనించిన తన సహచర కూలీలు దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామంలో విషాదం నెలకొన్నది.

### క్రికెట్ టోర్నీ ప్రారంభం

సిరిసిల్ల రూరల్, మార్చి 7: తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లెలో గురువారం ఏసిరెడ్డి మల్లారెడ్డి-నర్సవ్వ స్మారక క్రికెట్‌టోర్నీని బీఆర్ఎస్ నాయకుడు ఏసిరెడ్డి రాంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుర్గా ప్రసాద్, నూనె కిషన్, మీరాల శ్రీనివాస్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# 'చేతి'లో కమలం

- ఢిల్లీలో కుస్తీ..గల్లీలో దోస్తీ
- వేములవాడ బల్దియా వైస్ చైర్మన్ అభ్యర్థి బింగి మహేశ్‌కు జైకొట్టిన బీజేపీ

వేములవాడ, మార్చి7: కాంగ్రెస్, బీజేపీ ములాఖత్ అయ్యాయి. ఢిల్లీలో కుస్తీ నాటకానికి తెరలేపుతున్న ఈ రెండు పార్టీలు గల్లీలో మాత్రం దోస్తీ చేస్తున్నాయి. వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక సాక్షిగా వీరి కుమ్మక్కు రాజకీయం బట్టబయలైంది. వేములవాడ పురపాలక సంఘ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను గురువారం ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పూజారి గౌతిమి నేతృత్వంలో నిర్వహించారు. 28 మంది కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఎన్నికల అధికారి సూచన మేరకు 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ వైస్‌చైర్మన్‌గా కాంగ్రెస్‌కు చెందిన బింగి మహేశ్‌ను ప్రతిపాదించగా 24 వవార్డు కౌన్సిలర్ అన్నారం ఉమారాణి బలపరిచారు. బీఆర్ఎస్ నుంచి 10వవార్డు కౌన్సిలర్ సిరిగిరి రామ్‌చందర్, మారంకుమార్‌ను ప్రతిపాదించగా 21వవార్డు కౌన్సిలర్ నరాల శేఖర్ బలపరిచారు. ముందుగా తెలుగు అక్షరాల ప్రకారం బింగి మహేశ్‌కు మద్దతు తెలిపే వారిని చేతులు ఎత్తాల్సిందిగా ఆమె సూచించారు. దీంతో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ రెబెల్ కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. దీంతో కాంగ్రెస్ బలం 17కు చేరగా, మారంకుమార్‌కు 10మంది మాత్రమే మద్దతిచ్చారు. దీంతో మహేశ్ గెలుపొందినట్లు ప్రకటించారు.

కాంగ్రెస్ అభ్యర్థి మహేశ్‌కు మద్దతుగా చేతులు లేపిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీజేపీ కౌన్సిలర్లు

### బరి తెగించిన బీజేపీ..

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బరితెగించింది. కాంగ్రెస్ అభ్యర్థి మహేశ్‌కు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సతీమణి 28వవార్డు కౌన్సిలర్ ప్రతాప హిమబిందు, పార్టీ పట్టణాధ్యక్షుడు, 20వ వార్డు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, 13, 26 వార్డుల కౌన్సిలర్లు గడ్డమీది లావణ్య, ముప్పిడి సునంద కాంగ్రెస్‌కు ఓటేశారు. అలాగే బీఆర్ఎస్ నుంచి గెలిచిన 2వార్డు కౌన్సిలర్ రెండు మిద్దెల జయ, 5వార్డు కౌన్సిలర్ జడల లక్ష్మి, 11వార్డు కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాసరావు, 16వార్డు కౌన్సిలర్ కొండ శ్రీలత, 18వార్డు కౌన్సిలర్ కొండ పావని, 23వవార్డు కౌన్సిలర్, మాజీ వైస్ చైర్మన్ మధూరాజేందర్ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపి పార్టీకి వెన్నుపోటు పొడిచారు. కాగా, బింగి మహేశ్ ఎన్నికైన వెంటనే ప్రమాణం చేశారు. .

### బోరు ప్రారంభం

బోరు మోటర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ బైరగోని లావణ్య

చందుర్తి, మార్చి 7: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ బైరగోని లావణ్య, మండల పరిషత్ నిధులు రూ.1.30 లక్షలతో బోర్ వేయించి గురువారం ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఇక్కడ కోఆప్షన్ సభ్యులు కమలాకర్, ఎంపీటీసీ రేణుక సత్యం, ప్యాక్స్ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు రమేశ్, ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

### కే కే మహేందర్‌రెడ్డిపై పద్మశాలీల ఫిర్యాదు

తెలంగాణ చౌక్, మార్చి 7: తమను కించపరిచేలా మాట్లాడిన కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పద్మశాలీ సంఘ బాధ్యులు గురువారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వకపోవడంతో నేతకార్మికులు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దిక్కుతోచని స్థితిలో పాపడాలు అమ్ముకుంటున్న నేత కార్మికుడిని ఉద్దేశించి కేకే అవమానించేలా మాట్లాడడం బాధాకరమన్నారు. కేకేపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ బొల్లి రామ్మోహన్, గుండ్లపల్లి పుర్ణచందర్, గాజుల బాలయ్య, దార్ణం లక్ష్మీనారాయణ, రాపెల్లి ప్ర